1st Happy Work Anniversary. 1 Year

షణ్ముఖ

SHANMUKHAVELUGU వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF IRK PEN

సంపుటి : 3 సంచిక : 92 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 06 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 92 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Monday 06 April 2026 PAGES : 8 PRICE : 3/-

భౌగోళిక సవాళ్లను అధిగమించేశాం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 05)

'ఇటీవలి అంతర్జాతీయ కుదుపులు భారత సామర్థ్యానికి పరీక్షగా నిలిచాయి, దేశం వాటిని విజయవంతంగా అధిగమించింది' అని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ శనివారం వ్యాఖ్యానించారు. రాయ్‌పుర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 15వ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ మాటలన్నారు. దేశీయంగా, అంతర్జాతీయంగా తలెత్తిన సవాళ్లను భారత్ విజయవంతంగా ఎదుర్కొందని జైశంకర్ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో తలెత్తిన ఇంధన సమస్యను భారత్ అధిగమించిందని ఆయన పరోక్షంగా పేర్కొన్నారు. "ఇప్పుడు మన ఆర్థికవ్యవస్థ ప్రపంచంలో ఐదో స్థానంలో నిలిచింది. ఇటీవలి భౌగోళిక కుదుపుల నుంచి విజయవంతంగా బయటపడ్డాం" అని ఆయన అన్నారు.

నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 05)

నీటి సంరక్షణ – జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టనుంది. సోమవారం తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో జరిగే కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో యాక్షన్ ప్లాన్‌పై రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.నీటి పారుదల, అటవీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సమన్వయంతో 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ▶మిగతా 2లో

అమరావతికి మేం వ్యతిరేకం కాదు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 05)

'అమరావతి'కి తాము వ్యతిరేకం కాదని, ఆ పేరుతో అక్కడ జరుగుతున్న అవినీతికి, చదరపు అడుగుకు రూ.14వేల ఖర్చుతో జరుగుతున్న పనులకు వ్యతిరేకమని శాసనమండలిలో ప్రతిపక్ష నేత, వైకాపా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణం త్వరగా చేపట్టకపోతే, ప్రత్యామ్నాయం కోసం తప్పక ఆలోచిస్తామని, అందులో తిరుగు లేదన్నారు. 'వైకాపా హయాంలో అమరావతి మాకు ప్రాధాన్యం కాదు. అప్పుడది శాసన రాజధాని. విశాఖ కార్యనిర్వాహక రాజధాని, కర్నూలు న్యాయ రాజధాని. తప్పో ఒప్పో అప్పుడు మా లైన్ అది' అని శనివారం విశాఖలో విలేకర్లతో మాట్లాడుతూ బొత్స అన్నారు. 'జగన్ ఎక్కడైనా అమరావతి వద్దన్నారా? మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య ప్రాంతాలను కలిపితే బాగుంటుందని వాటి మొదటి అక్షరాలతో మావిగన్ వచ్చేలా చెప్పారు. ఆ ప్రాంత ప్రజలకు మేలు జరగాలని అన్నారే తప్ప.. మావిగన్ పేరు ఎక్కడైనా నిఘంటువుల్లో ఉంటుందా' అని బొత్స ప్రశ్నించారు.

ప్రజల దృష్టిని మరల్చడానికే.. : 'రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వారి దృష్టి మరల్చడానికే రాజధాని అంశాన్ని తెరమీదికి తెచ్చారు. ఎన్డీయేలో తెదేపా అవసరం ఉంది కాబట్టి పార్లమెంటులో చట్టం చేశారు. మళ్లీ వైకాపా వస్తే దాన్ని ఎందుకు సవరించలేం? రాజ్యాంగాన్నే సవరిస్తున్నప్పుడు ఈ చట్టాన్ని సవరించలేమా? ప్రత్యేక హోదాకు, ▶మిగతా 2లో

గడువు మీరొద్దు.. నాణ్యత తగ్గొద్దు



- అమరావతి పనుల్లో జాప్యంపై గుత్తేదారు సంస్థలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- కఠిన చర్యలదాకా పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు
- అగ్నిప్రమాద ఘటనలపై తీవ్ర అసంతృప్తి
- అధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సమీక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 05)

రాజధాని నిర్మాణ పనుల్లో జాప్యం చేస్తున్న గుత్తేదారు సంస్థల ప్రతినిధులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నిసార్లు చెప్పినా సీరియస్‌నెస్ రావడం లేదని, ఇకపై లక్ష్యానికి తగ్గట్టు పనులు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతి పనుల పురోగతిపై ముఖ్యమంత్రి శనివారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఉన్నతాధికారులతో కలిసి అధికారులు, గుత్తేదారు సంస్థల ప్రతినిధులతో సమీక్షించారు. 'రాజధాని పనుల్లో కొన్ని సంస్థలు లక్ష్యానికంటే బాగా వెనుకబడ్డాయి. పనుల నాణ్యతలో తేడా వచ్చినా, సీరియస్‌నెస్ లేకపోయినా చర్యలు తప్పవు. పరిస్థితి అంతదాకా తెచ్చుకోవద్దు' అని మందలించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి కావాల్సిందేనని స్పష్టంచేశారు. రాజధానిలో వరస అగ్ని ప్రమాదాలు, నిర్మాణ సామగ్రి కాలిపోవడంపై తీవ్రంగా మండిపడ్డ సీఎం.. తగిన రక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కంపెనీలకు లేదా అని నిలదీశారు.

మీ నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు : ఇటీవలి అగ్ని ప్రమాదాలు, ఆనక నిర్మాణ సంస్థల ప్రతినిధులు స్పందించిన తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మీ నిర్లక్ష్యం వల్ల మీకు నష్టమే కాదు, ప్రభుత్వానికీ చెడ్డపేరు వస్తోంది. రాజధానిలో శాంతిభద్రతల నిర్వహణ సరిగ్గా లేదన్న ▶మిగతా 2లో

అమరావతిపై కడుపు మంటతోనే జగన్ కొత్త నాటకం: పట్టాభి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 05)

అమరావతితో పాటు సీఆర్‌డీఏ పరిధి మొత్తం అభివృద్ధి జరుగుతుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. జగన్ 3 ముక్కలాట నాటకం అయిపోయిందని.. మావిగన్ మొదలైందని ఎద్దేవా చేశారు. స్పష్టంగా జీవో ఇచ్చినా.. సరిగా చూడకుండా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. సీఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నం చేశారా.. లేదా? అని నిలదీశారు.వైకాపా హయాంలో ఏపీసీఆర్‌డీఏ అక్కర్లేదని జగన్ బిల్లు ఎందుకు పెట్టారన్నారు. "జగన్ ఎన్ని నాటకాలాడినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. అమరావతిపై ఉన్న కడుపు మంటతోనే కొత్త నాటకం ఆడుతున్నారు. కొత్త పేర్లు తీసుకొచ్చిన జగన్‌ను చూసి.. ప్రజలు నవ్వుకుంటున్నారు. సీఆర్‌డీఏ మ్యాప్ చూస్తే చంద్రబాబు విజన్ ఏంటో అర్థమవుతుంది" అని పట్టాభి అన్నారు.

అవినీతి, దోపిడీ జగన్‌కు రెండు కళ్లు: ప్రత్తిపాటి

అవినీతి, దోపిడీ జగన్‌కు రెండు కళ్లు అని ▶మిగతా 2లో

రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా?: మంత్రి పార్థసారథి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 05)

రాజధానిపై ఏం మాట్లాడుతున్నారో వైకాపా అధినేత జగన్‌కు కనీసం అర్థమవుతుందా? అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకం ఉందన్నారు. ఆ నమ్మకంతోనే రైతులు రాజధానికి స్వచ్ఛందంగా భూమిలిచ్చారని పేర్కొన్నారు. "రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా..?. రాబోయే రోజుల్లో వైకాపాకు ప్రజలు పుట్టగతులు లేకుండా చేస్తారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తాన్ని అమరావతికి ఖర్చు పెడుతున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు" అని మంత్రి మండిపడ్డారు.

జగన్ దీనికేమని సమాధానం చెబుతారు?: కన్నా లక్ష్మీనారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 05)



వైసీపీ అధినేత జగన్ పై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని నిర్మాణ వ్యయంపై జగన్ ఉద్దేశపూర్వకంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విశాఖపట్నంలోని రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ఖర్చుతో పోలుస్తూ ఆయన కొన్ని సంచలన లెక్కలను బయటపెట్టారు."ఆంధ్రుల కోసం కడుతున్న రాజధానికి చదరపు అడుగుకి రూ.12,000 అవుతుందని జగన్ అబద్ధాలు చెబుతున్నారు. అలాంటప్పుడు తన విలాసాల కోసం ▶మిగతా 2లో

ఇది జగన్ కొత్త ఆలోచన కాదు.. 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు: పట్టాభి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 05)

విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ప్రాంతాలను కలుపుతూ 'మావిగన్' పేరిట గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేత, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా స్పందించారు. జగన్ ఇప్పుడు చెబుతున్నది కొత్త ఆలోచన కాదని, 11 సంవత్సరాల క్రితమే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఈ ప్రణాళికకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తమకు ఎవరూ అభివృద్ధి పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని, ఏ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలో చంద్రబాబుకు బాగా తెలుసని పట్టాభి వ్యాఖ్యానించారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

11 ఏళ్ల క్రితమే చంద్రబాబు విజన్ : 2014లో రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రచించారని పట్టాభి గుర్తుచేశారు. ఇందులో భాగంగానే 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించి, క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్డీఏ)ను ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు 8,350 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో సీఆర్డీఏను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మచిలీపట్నం సమీపంలోని మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాల నుంచి గుంటూరు దాటి ఎడ్లపాడు వరకు సీఆర్డీఏ పరిధి విస్తరించి ఉందని, ఈ మ్యాప్ చూస్తే చంద్రబాబు దార్శనికత ఏమిటో అర్థమవుతుందని అన్నారు. "ఇప్పుడు జగన్ గారు చెబుతున్న గ్రోత్ కారిడార్ ఆలోచన 2015 సెప్టెంబర్ 22న జారీ చేసిన ▶మిగతా 2లో

రాజధానిపై 9 సార్లు మాట మార్చడమే జగన్ విశ్వసనీయతా?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 05)

రాజధానిపై తొమ్మిదిసార్లు మాట మార్చిన వైకాపా అధినేత జగన్‌కు విశ్వసనీయత ఉందా అని మంత్రులు అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాజధాని అమరావతికి వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ ▶మిగతా 2లో

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)
ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ మాజీ ఉప ప్రధాని, మొట్ట మొదటి దేశ కార్మిక శాఖ మంత్రి స్వర్గీయ బాబూజీ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా అలాగే భారతదేశ ఉప ప్రధానిగా ఈ దేశానికి బాబు జగజీవన్ రామ్ అనేక సేవలందించారని అలాగే అట్టడుగు వర్గాల బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన సేవలు చాలా గొప్పవని ఆయన కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ ని నేటితరం నాయకులు యువకులు ఆదర్శంగా తీసుకోవాలని షేక్ సైదా కోరారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవి రెడ్డి ఆదినారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, కోటేశ్వరరావు, పాలంక రెడ్డి, రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు సయ్యద్ రఫీ, రాష్ట్ర కేకేసి ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు పయనం మధు, జాకబ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత జిల్లా కంట్రోల్ బోర్డు సభ్యులు కృష్ణ బాబు, వెంకటేష్, చంద్ర, ప్రదీప్, ఎల్లమంద, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం

కోడిపందెం ఆడుతున్న స్థావరం పై పోలీసులు దాడి
అదుపులో 18 మంది, 9 కోళ్ళు, 9 బైకులు,
రూ.19,100 నగదు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)
ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక పోలీసు బృందాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం టాస్క్ ఫోర్స్ సీఐ యు సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ సుదర్శన్, ఏఎస్ఐ మహబూబ్ బాషా, సిబ్బంది కలిసి ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరంపాడు గ్రామ పొలాల్లో కోడిపందెం స్థావరం పై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోడిపందాలు ఆడుతున్న 18 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 9 కోళ్లు, 9 మోటార్ సైకిళ్లు, రూ. 19,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

రోడ్డు ప్రమాదాల పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఏప్రిల్ 5)
పట్టణంలోని అంకాలమ్మ వీధిలో ఎస్ఐ అనోక్ ఆదివారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో ప్రజలతో సమావేశమయ్యారు. వారికి రోడ్ ప్రమాదాల గురించి, ముఖ్యంగా మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువకులకు, క్రికెట్ బెట్టింగ్స్, సైబర్ క్రైమ్స్ కి పాల్పడకుండా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

గడువు మీరొద్దు.. నాణ్యత తగ్గొద్దు

భావన ప్రజల్లో కలుగుతుంది. రాజధానిలో ఎప్పుడేం జరుగుతుందా? ఎప్పుడు బురదజల్లుదామా అని విపక్షం కాచుక్కూర్చుంది. వాళ్లు ప్రతిదీ రాజకీయం చేస్తున్నారు. చిన్న ఘటననూ భూతద్దంలో చూపిస్తారు. రాజధానిలో నిర్మాణ సామగ్రిని నేనే తగలబెట్టించానని ప్రచారం చేసినా ఆశ్చర్యం లేదు. మీ అజాగ్రత్త వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించను' అని హెచ్చరించారు. నిర్మాణాల్లో జాప్యంపై ఎన్నిసార్లు హెచ్చరించినా కొన్ని సంస్థలు పట్టించుకోవడం లేదని, ప్రాజెక్టు మేనేజర్లుగా సరైన వ్యక్తుల్ని పెట్టుకోవడం లేదని ఏడీసీఎల్ చైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి ప్రస్తావించారు. సీఎం స్పందిస్తూ ప్రాజెక్టు మేనేజర్లు సరిగ్గా లేక పనులపై ప్రభావం పడటాన్ని సహించబోమని స్పష్టంచేశారు.

మీరంతా చరిత్రలో భాగస్వాములు..

రాజధానిలో నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వేగం పెంచాలని సీఎం ఆదేశించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. 'గతంలో మీరు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి ఉండొచ్చు. ఈ పనులను కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దు. చరిత్రలో భాగస్వాములం అవుతున్నామన్న భావనతో చేయాలి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా రూపొందించాలన్న ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలుచేసి చూపాలి. నిర్మాణంలో నాణ్యత పాటించాలి. గ్రీన్‌ఎనర్జీ, ఆధునిక సాంకేతికతను వాడుకోవాల'ని సూచించారు.

రాజధాని అమరావతి పనులపై క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి నారాయణ. సీఆర్డీయే, ఏడీసీ ఉన్నతాధికారులు, పనులు చేస్తున్న సంస్థల ప్రతినిధులు

స్థానిక కార్మికుల్ని నియమించుకోండి

నివాస భవనాలు, రహదారులు వంటి ప్రధాన మౌలిక వసతులు, ఎల్పీఎస్ లేఅవుట్లతో పాటు ఐకానిక్ భవనాలైన శాసనసభ, హైకోర్టు, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణ పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. 'ఇప్పటి వరకు రూ.50,943 కోట్ల విలువైన పనులు మొదలయ్యాయి. 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనిచేస్తున్నార'ంటూ అధికారులు వివరించారు. కాంట్రాక్టు సంస్థల వారీగా చేపట్టిన నిర్మాణాలు, పురోగతిని సీఎం ముందుంచారు. కార్మికుల కొరతను సీఎం దృష్టికి తేగా, స్థానికంగా నైపుణ్యమున్న వారితో పనులు చేయించాలని సూచించారు. 5,580 యంత్రాలు అవసరం కాగా, ప్రస్తుతం 3,767 యంత్రాలు పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు.

ఆలోచనలు పంచుకోండి

వారం, నెలవారీ లక్ష్యాలు పెట్టుకుని పనిచేయాలని సీఎం ఆదేశించారు. 'నిర్దేశించుకున్న లక్ష్యాలు, ప్రస్తుత పురోగతిని బట్టి చూస్తే వారానికి రూ.941 కోట్ల విలువైన పనులు చేయాలి. వచ్చే వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు. కాబట్టి, ఇప్పుడే వేగం పెంచాలి. ఎక్కువ ప్రాజెక్టులు చేపట్టిన నిర్మాణ సంస్థలు మరింత దృష్టి సారించాలి. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేద'ని తెలిపారు. అమరావతి ప్రతిష్ఠను పెంచేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఆలోచనలుంటే పంచుకోవచ్చని ఆహ్వానించారు.

ఇసుక, గ్రావెల్ గ్రీన్‌ఛానల్‌లో..

రాజధాని పనులకు ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూడాలని, వాటి కొరత వల్ల పనులు జాప్యం కావొద్దని చంద్రబాబు ఆదేశించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ సానుకూలంగా ఉన్నా, అటవీ అధికారులు సహకరించకపోవడం వల్ల గ్రావెల్‌కి ఇబ్బంది తలెత్తుతోందని అధికారులు చెప్పగా, సీఎం ఆగ్రహించారు. రాజధాని పనులకు కావాల్సిన ఇసుక, గ్రావెల్ గ్రీన్‌ఛానల్ ద్వారా వెళ్లాలని, ఎవరి ఒత్తిళ్లకూ తలొగ్గద్దని స్పష్టంచేశారు. ఈ విషయంలో ఎవరైనా ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని సూచించారు.

అమరావతికి మేం వ్యతిరేకం కాదు

స్టీల్‌ప్లాంటు పరిరక్షణకూ చట్టం చేయించాలి. కూటమి ప్రభుత్వం అమరావతి కోసం ఇప్పటివరకు ఎంత ఖర్చుచేసింది, ఎంత పని చేశారు, బకాయిలు ఎంతిచ్చారో లెక్కచెప్పండి. అనుకున్నంత అభివృద్ధి జరగకపోతే... వైకాపా ప్రత్యామ్నాయానికి వెళ్తుంది. సభలో వాస్తవాలు అడుగుతామనే అమరావతి రాజధాని బిల్లును మండలికి తీసుకురాలేదు' అని బొత్స అన్నారు. సమావేశంలో మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు.

జగన్ దీనికేమని సమాధానం చెబుతారు?: కన్నా లక్ష్మీనారాయణ

కట్టిన రుషికొండ ప్యాలెస్‌కు ఇంత భారీగా ఎందుకు ఖర్చు చేశారు? దీనికి జగన్ ఏం సమాధానం చెబుతారు?" అని కన్నా లక్ష్మీనారాయణ నిలదీశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, రాజధాని విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

అమరావతి నిర్మాణానికి చదరపు అడుగుకు అయ్యే ఖర్చు కేవలం రూ.6,985 మాత్రమేనని కన్నా పేర్కొన్నారు. అదే సమయంలో, జగన్ తన సొంత విలాసాల కోసం కట్టించుకున్న రుషికొండ ప్యాలెస్‌కు చదరపు అడుగుకు రూ.35,714 ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. అంతేకాదు, పోలిక కోసం ఆయన తెలంగాణ కొత్త సచివాలయానికి చదరపు అడుగుకు రూ.6,500, ఢిల్లీలోని కొత్త పార్లమెంటు భవనానికి రూ.17,291 ఖర్చయిందని వివరించారు.

ఇది జగన్ కొత్త ఆలోచన కాదు.. 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు: పట్టాభి

జీవో నంబర్ 207లోనే ఉంది. మచిలీపట్నం నుంచి ఎడ్లపాడు వరకు ఉన్న ప్రాంతమంతా అభివృద్ధి చేయాలనేది చంద్రబాబు నాటి ప్రణాళిక" అని పట్టాభి పేర్కొన్నారు.

సీఆర్డీఏను రద్దు చేయాలని చూసింది మీరు కాదా?

ఈ ప్రాంతంపై ఇప్పుడు కొత్తగా ప్రేమ చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డి, 2020లో ఇదే సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేసేందుకు ఎందుకు ప్రయత్నించారని పట్టాభి ప్రశ్నించారు. మూడు రాజధానుల పేరుతో ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని చూసింది నిజం కాదా అని నిలదీశారు. "ఒకవైపు హైదరాబాద్‌లో హెచ్ఎండీఏ, ఔటర్ రింగ్ రోడ్డుతో చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో అందరికీ తెలుసు. అదే తరహా విజన్‌తో ఏపీలో సీఆర్డీఏను ఏర్పాటు చేస్తే, దాన్ని నాశనం చేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఇప్పుడు ఓటమి తర్వాత మళ్లీ ఈ ప్రాంతంపై ప్రేమ నటిస్తున్నారు" అని ఆయన విమర్శించారు.

రాజధానిపై 9 సార్లు మాట మార్చడమే జగన్ విశ్వసనీయతా?

పార్టీలూ మద్దతు తెలిపాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండడం ఇష్టం లేకే 'అమరావతి చట్టబద్ధత బిల్లు'పై చర్చలో పాల్గొనకుండా వైకాపా ఎంపీలు వాకౌట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజారాజధాని అంటే అంత కక్ష ఎందుకు జగన్ అని నిలదీశారు. అసలు వైకాపా మద్దతుతోనే రాష్ట్ర విభజన అడ్డగోలుగా జరిగిందని దుయ్యబట్టారు. విభజన వల్ల ఏపీ, తెలంగాణ రెండూ నష్టపోరాదని చివరి నిమిషం వరకూ చంద్రబాబు పోరాడారని గుర్తుచేశారు. వైకాపా, సాక్షి రాష్ట్రంపై నిత్యం విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు.'ఇప్పుడు వైకాపాలో ఉన్న పలువురు ముఖ్య నాయకులు అప్పట్లో కాంగ్రెస్‌లోనే ఉన్నారు. బొత్స సత్యనారాయణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. అప్పుడు వారికి జ్ఞానం ఉంటే రాష్ట్రానికి రాజధాని లేదు.. ఒక ప్రాంతాన్ని గుర్తించి రాజధానిగా ప్రకటించాలని ఎందుకు అడగలేదు? 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో అమరావతి నిర్మాణం జరగాలని ఆకాంక్షించి శాసనసభలో చర్చపెట్టారు. 13 గంటల పాటు చర్చ జరిగింది. ఇప్పుడు అమరావతిని వ్యతిరేకిస్తున్న ఆ వ్యక్తే అప్పట్లో శాసనసభ సాక్షిగా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పైగా తాను అమరావతిలో ఇల్లు కూడా కట్టుకున్నానని.. రాజధాని మార్చనని నమ్మించారు. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు మావిగన్ పేరుతో మరో నాటకానికి తెరలేపారు' అని జగన్‌ను ఉద్దేశించి అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి

రాష్ట్రాభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో పాల్గొనకుండా ఎందుకు పారిపోయారని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నిలదీశారు. 'రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి. ఆయన ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో సీమ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ.రెండు వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకం మీద అప్పుడు, ఇప్పుడు నాటకాలాడుతున్నారు" అని ధ్వజమెత్తారు.

నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని, ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలని ఆదేశించారు. జులై 10 నుంచి 14 వరకు.. పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సూచించారు. సాగునీటి సంఘాలే కేంద్రీకృతంగా ఈ కార్యక్రమాలు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించారు.

వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయడం సహా.. పూడికతీత పనులు చేపట్టాలన్నారు. గుర్రపు డెక్క తొలగించాలని.. చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అవసరమైన మేరకు చెక్ డ్యామ్‌లను రిపేర్లు చేయాలని.. కొత్త స్ట్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలు వాటర్ బడ్జెట్ తయారు చేసుకోవాలని సూచించారు. ప్రజాచైతన్యం, ప్రజల భాగస్వామ్యంతో 100 రోజుల ఉద్యమాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

అమరావతిపై కడుపు మంటతోనే జగన్ కొత్త నాటకం: పట్టాభి

తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ ముఠా తీరు మారలేదని విమర్శించారు. రాజధానిపై జగన్ చిమ్మే ప్రతి విషపు బొట్టు.. ఆయన పతనానికే అన్నారు. అమరావతిని బలపరిస్తేనే ప్రజల్లో ఉంటారని వైకాపా గ్రహించాలన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం

టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం

(షణ్ముఖ వెలుగు, దర్శి, ఏప్రిల్ 5)
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డిఏ కూటమి పరుగులు పెడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం అన్నారు. దర్శి నియోజకవర్గంలో గుంటి గంగమ్మ తిరుణాల సందర్భంగా శనివారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుపోయిందని విమర్శించారు. ముఖ్యంగా ప్రభుత్వ వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారని అందువల్లనే 151 సీట్ల నుండి వైసీపీ పార్టీ 11 సీట్లకు దిగజారి పోయిందని అన్నారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను సరైన మార్గంలో మార్చగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్న చంద్రబాబుకు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రజలు పట్టం కట్టారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అక్రమంగా కేసులు పెట్టి జైల్లో వేశారని, ఆ సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు ఎంతో అండగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో పార్టీ యువనేత, రాష్ట్ర యువ ఆశాకిరణం లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకొస్తున్నారని అన్నారు. అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న క్వాంటం డేటా సెంటర్ ను లోకేష్ ఎంతో సమయస్ఫూర్తితో ఆ కంపెనీ ప్రతినిధులతో చర్చించి మన రాష్ట్రానికి తీసుకురావడం మన అదృష్టమని అన్నారు. పారిశ్రామికీకరణ వేగవంతం కావడం వలన రాష్ట్రంలో లక్షలాదిమంది యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గందరగోళం సృష్టించేందుకు నిరంతరం కుట్ర పన్నుతుందని విమర్శించారు. వీటన్నింటినీ చేదించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతికి రాష్ట్ర రాజధానిగా చట్టబద్ధత కల్పించి, రాష్ట్ర ప్రజలకు ఎంతో సేవా చేశారని అన్నారు. ఎన్డీఏ కూటమి గత 20 మాసాల పరిపాలన పట్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తితో ఉన్నారని టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
తెలుగు
ప్రతి వార్త తెలుగు వైపు — తెలుగు దినపత్రిక

06.04.26 సోమవారం

దేశానికి ఆదర్శం దేవరంపాడు
ఉప్పు సత్యాగ్రహం

ఉప్పు సత్యాగ్రహంలో సత్తా చాటిన ప్రకాశం జిల్లా



దండి సముద్రతీరంలో ఉప్పు మడుల నుండి ఉప్పును సేకరిస్తున్న మహాత్మా గాంధీ.

పేదవారు గంజిలోకి సైతం ఉప్పును కొనలేని స్థాయిలో బ్రిటిష్ ప్రభుత్వం ఉప్పు పై పన్నును విధించడంతో పాటు అనుమతి లేనిదే ఉప్పు మడులలోకి ప్రవేశించి ఉప్పు సేకరించడం శిక్షార్హమైన నేరంగా బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించడాన్ని నిరసిస్తూ మహాత్మా గాంధీ ఉప్పు సత్యాగ్రహం రూపంలో తిరుగుబాటు ప్రకటించారు. కఠినమైన ఉప్పు చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మహాత్మాగాంధీ 1930 మార్చి 12న గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం నుండి అక్కడకు 241 మైళ్ళకు పైగా దూరంలోని సముద్రతీర గ్రామమైన దండి వరకు పాదయాత్ర నిర్వహించారు. 79 మంది అనుచరులతో ప్రారంభమైన ఈ యాత్రలో పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి ఎర్నేని సుబ్రహ్మణ్యం. వందలాది ప్రజలు గాంధీజీని ఈ యాత్రలో అనుసరించారు. 1930 ఏప్రిల్ 5వ తేదీన మహాత్మా గాంధీ దండి చేరుకున్నారు. ఏప్రిల్ 6వ తేదీ ఉదయం సముద్ర స్నానం చేసి ఉప్పు మడుల నుండి ఉప్పును గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ఆంగ్ల ప్రభుత్వ నిరంకుశ ఉప్పు చట్టాలను మహాత్మా గాంధీ ధిక్కరించారు. మహిళలు పెద్ద పెద్ద పాత్రల్లో సముద్రపు నీటిని తెచ్చి వేడి చేసి ఉప్పు తయారు చేశారు. ఉప్పు సత్యాగ్రహానికి దేశవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను మరింత భాగస్వాములను చేసేందుకు ఉప్పు సత్యాగ్రహం ఎంతగానో ఉపకరించింది.

ప్రకాశం జిల్లాలో కూడా ఉప్పు సత్యాగ్రహం ఉధృతంగా సాగింది.

దేవరంపాడు, చిన్నగంజాం, వాడరేవులలో ఉప్పు సత్యాగ్రహ శిబిరాలు ఏర్పడ్డాయి. 600 మంది సత్యాగ్రహులు పాల్గొన్నారు. ఒంగోలు సమీపంలోని దేవరంపాడులోని ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు భవనం ఉప్పు సత్యాగ్రహుల శిబిరంగా ఉపయోగపడింది. సత్యాగ్రహులు అక్కడికి సమీపంలోని ప్రభుత్వ ఉప్పు గోదాముల పై దాడులు చేసేవారు. ఆంగ్ల సైనికులు, పోలీసులు సత్యాగ్రహుల పై లాఠీ ఛార్జి చేసి తరిమికొట్టి భవనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ అని బోర్డు పెట్టేవారు. మరల సత్యాగ్రహులు ఆ భవనం పై దాడి చేసి పోలీస్ స్టేషన్ అని ఉన్న బోర్డును తొలగించేవారు. ఈ విధంగా చాలా కాలం పాటు జరిగింది. దేవరంపాడులో జరిగిన ఉప్పు సత్యాగ్రహం యావద్దేశం దృష్టిని ఆకర్షించింది. మహారాష్ట్రలోని ఉప్పు గోదాముల పై దాడులు చేయనున్నట్లు మహాత్మాగాంధీ ప్రకటించడంతో బ్రిటిష్ ప్రభుత్వం గాంధీని అరెస్ట్ చేసి జైలుకు తరలించింది. సరోజినీ నాయుడు ఆ పోరాటాన్ని ముందుండి నడిపించారు.

గాంధీజీ అరెస్టు వార్తతో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉప్పు సత్యాగ్రహం మరింత ఉధృతంగా సాగింది. అనంతర కాలంలో బ్రిటిష్ ప్రభుత్వం మహాత్మా గాంధీతో చర్చలు జరిపి సత్యాగ్రహులను జైలు నుండి విడుదల చేయడంతో పాటు ఉప్పు చట్టాలను సడలించింది. ఉప్పు మడుల నుండి ఉప్పు సేకరించుకోవడానికి అనుమతించింది. దాంతో మహాత్మా గాంధీ ఉప్పు సత్యాగ్రహాన్ని విరమించారు. ఉప్పు సత్యాగ్రహం ప్రకాశం జిల్లాలో విజయవంతమైన దానికి గుర్తుగా దేవరంపాడులో విజయ స్తంభాన్ని 1935 నవంబర్ 21న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబు రాజేంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. ఆ సందర్భంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం ఒక ట్రస్టు డీడును తయారు చేయించారు. తనకు గల స్థలాన్ని, భవనాన్ని ప్రకాశం పంతులు ట్రస్టుకు విరాళంగా ఇచ్చారు. ప్రతి ఏటా జ్యేష్ఠ మాసంలో ఉప్పు పోరాట సంస్మరణ కార్యక్రమం జరపాలంటూ ప్రకాశం పంతులు సూచించినా అనంతర కాలంలో అది అమలుకు నోచుకోలేదు. దేవరంపాడును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు స్వాతంత్ర్య పోరాట గాథను నేటి తరానికి తెలియ చెప్పేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. సందర్శకులకు కనీస వసతులు, రవాణా సౌకర్యం కల్పిస్తే దేవరంపాడు గొప్ప పర్యాటక కేంద్రంగా మారే అవకాశం కలుగుతుంది.



(ఎం.వి.ఎస్ శాస్త్రి, అధ్యక్షులు)
మహాత్మా గాంధీ
స్ఫూర్తి కేంద్రం, ఒంగోలు
సెల్. నెం.9948409528)



ఉప్పు సత్యాగ్రహంలో భాగంగా దండి యాత్రలో అనుచరులతో ముందుకు సాగుతున్న మహాత్మా గాంధీ.



ఉప్పు సత్యాగ్రహం విజయవంతమైనందుకు గుర్తుగా దేవరంపాడులో ప్రతిష్టించిన విజయ స్తంభం

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కృషి

నేటి యువతకు స్ఫూర్తిదాయకం
బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కృషి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనం నందు జరిగిన కార్యక్రమంలో బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్, వివిధ దళిత సంఘాల నాయకులతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి చరిత్రలో నిలిచిపోయిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ రోజు పండుగ వాతావరణంలో ఆయన జయంతిని జరుపుకుంటున్నామన్నారు. బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, దేశానికి ఆయన చేసిన సేవలు నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. బీహార్ రాష్ట్రంలోని మారుమూల గ్రామంలో పుట్టి అతిపెద్ద విశ్వవిద్యాలయాల్లో చదువుకుని, తన స్వయంకృషి, పట్టుదలతో దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన మహనీయుడని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల యువత చదువులో రాణించి ఉన్నత (తరువాయి 4లో...)

నేడు జిల్లా కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్
మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 5)
మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో గల మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



జగ్జీవన్ రామ్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

జిల్లా కలెక్టర్ విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 5)
ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, అనగారిని వర్గాల అభ్యున్నతికి ఆజన్మాంతం పనిచేసిన ధీరుడు బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత కొనియాడారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, భాజపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి వై రామచంద్రారెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంటరానితనానికి వ్యతిరేకంగా విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు చేసి జనచైతన్యం తీసుకొచ్చారని తెలిపారు. సుదీర్ఘకాలం పార్లమెంటెరియన్‌గా పనిచేసి చట్ట సభల్లో తన సత్తా చూపిన ఆయన ఆకరి క్షణం వరకు దళిత జాతి సముద్ధరణ కోసమే తపించారన్నారు. నేటి తరం (తరువాయి 4లో...)



అద్దంకిలో చింతలపూడితో వేగలేం...!

అందుకే వైసిపికి రాజీనామా

వైసీపీలో మొదలైన అసమ్మతి రాగం
బల్లికురవ కన్వీనర్ దేవినేని కృష్ణతో పాటు పలువురు నేతలు రాజీనామా
మాలో మాకే ఇంచార్జ్ అశోక్ కుమార్ కోవర్టులు పెడుతున్నాడంటూ ఆవేదన
రీల్స్ చేస్తూ పార్టీని నడపలేవంటూ ఘాటు వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 5)
అద్దంకిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ప్రవర్తనతో విసిగి వేసారి బల్లికురవ మండల కన్వీనర్‌గా రాజీనామా చేస్తున్నట్లు దేవినేని కృష్ణబాబు ఆదివారం అద్దంకిలోని పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. గత వైసిపి ఇంచార్జ్ తమ పై నమ్మకంతో కన్వీనర్ బాధ్యతలు అప్పగించారని, అప్పటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ నమ్ముకున్న కార్యకర్తలకు (తరువాయి 4లో...)

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కృషి







లక్ష్యాలను అందుకోవాలని కోరారు. కేంద్రమంత్రిగా పని చేసిన సమయంలో అట్టడుగు బడుగు, బలహీన వర్గాలకు, కార్మికులు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు. భారతదేశ చరిత్రలో సుమారు 30 సంవత్సరాలు కేంద్రమంత్రి గా, ఉపప్రధాని మంత్రి గా పని చేసి ఆయా శాఖలలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్రను వేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం అలుపు ఎరగని పోరాడిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. దేశంలో హరిత విప్లవం, నీలి విప్లవం తీసుకురావడంలో ఆయన కృషి చిరస్మరణీయమని, అలాగే బంగ్లాదేశ్ విముక్తి యుద్ధ సమయంలో ఆయన ప్రదర్శించిన స్ఫూర్తి దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలని, మన పిల్లలను బాగా చదివించుకుని ఉన్నత స్థితికి తీసుకువెళ్ళవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 విధానాన్ని తీసుకువచ్చి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని అందిపుచ్చుకుని పేద ప్రజలు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ఈ రోజు చాల చాల మంచి రోజు, ఏప్రిల్ నెల అంతా కూడా మహనీయులు జన్మించిన రోజు. అలాగే ఆ మహనీయుల ఆశయాలను, దిశానిర్దేశం ఇచ్చిన నెలగా మనం జరుపుకుంటామన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లను మనం రెండు కళ్ళుగా చూస్తామన్నారు. ఎందుకంటే వారందరూ సమకాలిక జీవితంలో సమకాలిక పరిస్థితుల్లో వచ్చి రాబోవు తరానికి చెరగనిముద్రగా నిలిచిపోయిన మహనీయులు అన్నారు. ఆనాడు ఉన్న పరిస్థితుల్లో వున్న కులవివక్ష, అసమానతల పై పోరాడి ఒక నాయకుడిగా ఎదిగి అత్యున్నత స్థానానికి చేరుకున్న మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్లో కార్మిక శాఖ మంత్రిగా, రక్షణ శాఖ, వ్యవసాయ శాఖ, రైల్వే తదితర మంత్రిత్వ శాఖలో సేవలందించి ఆ శాఖలకు వన్నె తెచ్చిన మహనీ యులన్నారు. వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఎంతో కొంత తోటివారికి సహాయం చేసి ఆయన బాటలో పయనించాలని ఆయన కోరారు. సమాజంలో మార్పు మన నుంచే రావాలన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నదని, ఆ అవకాశాలను అందిపుచ్చుకుని బడుగు, బలహీన వర్గాల ప్రజలు చదువుతో పాటు పారిశ్రామికంగా ఎదగాల్సిన అవసరం ఉంద న్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ చదువు అనేది ముఖ్యమని, మరి ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు చదువు చాల ముఖ్యమన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఇంతపెద్ద నాయకుడు అయ్యారంటే దానికి చదువు కూడా ఒక కారణమని చెప్పవచ్చు. చదువు ఆలోచన శక్తిని ఇస్తుం దన్నారు. చదువుకుంటే దళితులు ఏ స్థాయికైనా ఎదగతారు. ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు అనేది జగ్జీవన్ రామ్ జీవితాన్ని చూస్తే అర్థమౌతుందన్నారు. ఎన్నో శాఖలకు మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆహార భద్రత కల్పించే విషయంలో ఆయన చేసిన కృషి ఎంతో ఉందన్నారు. నేటి యువత జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, డిపిఓ వెంకటేశ్వర రావు, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ, నీలం నాగేంద్రరావు, తోరటి ఆనంద మాదిగ, చప్పిడి వెంకట్రావు, జే ఆంజనేయులు, చప్పిడి రవి శంకర్, కోటి మాదిగ, చప్పిడి కోటేశ్వరరావు, కత్తి కళ్యాణ్, కొమ్ము సుజన్ మాదిగ, పెద్దపోగు కోటేశ్వరరావు, రవి, సుదీర్, పాల డుగు రమేష్, తదితరులు ప్రసంగిస్తూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ బడుగువర్గాల అభ్యున్నతికి, దేశానికి చేసిన సేవలను వారు గుర్తుచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ రాం, ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు స్వర్గీయ

వీణ విజయరామరాజు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 5)
ఎస్‌టియు రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎర్రగొండపాలెం మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోం భవనం నందు ఏర్పాటు చేసిన సమావేశం నందు బాబు జగజ్జీవన్ రాం 119వ జయంతి, ఉపాధ్యాయ, ఉద్యమ పితామహులు స్వర్గీయ వీణ విజయరామరాజు 26వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశానాయక్ మాట్లాడుతూ మీకోసం అంటూ తన కోసం అంటూ ఏమి సాధించగా సర్వం సంఘం కోసం తన జీవితాన్ని ధారబోసి ఓ సంఘ శ్రేయోభిలాషిగా సమాజ స్ఫూర్తి కోసం వెల్లి సర్టిఫికెట్లను వదిలి ఉద్యమాలకే అంకితమై ఉద్యోగాన్ని త్యజించి ఉపాధ్యాయుల శ్రేయస్సుకై సుఖాలను మరిచి దృఢమైన ధ్యేయలకి విజయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ఎర్రగొండపాలెం తాలూకా అధ్యక్షులు చేదురి రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు డి రామదాసు, జే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఆర్ మాలకొండ నాయక్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శామ్యూల్, డి తిరుపతి నాయక్, ఉపాధ్యాయులు గుల్సన్ బేగ్, పార్థసారథి, ఆంజనేయులు, అబ్దుల్ కలాం, రామ్మోహనరావు, అంకన్న, ఏసోబు, రవీంద్ర, వినయ్ కుమార్, శ్రీనివాసులు, సుభాని, ఆవులయ్య, రామా నాయక్, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు


బాబు జగజ్జీవన్‌రాం

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)
సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రాం అని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన ఆదర్శనేతగా నిలిచారని, గొప్ప నాయకుడిగా ప్రజల మనసుల్లో చిరస్మరణీయుడిగా నిలిచారని తెలిపారు. పిన్న వయసులోనే భారత పార్లమెంటులో ప్రవేశించి, సుదీర్ఘకాలం మంత్రిగా సేవలందించడంతో పాటు ఉప ప్రధానిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు. అట్టడుగు మరియు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాటం అపూర్వమని, సమాన హక్కుల సాధనలో ఆయన పాత్ర ఎంతో కీలకమన్నారు. భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం అంశాన్ని పొందుపరచడంలో ప్రముఖ పాత్ర పోషించారని, కార్మికుల హక్కులు, వ్యవసాయ రంగ అభివృద్ధి, విద్యా విస్తరణ కోసం అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. మంచి ప్రజానాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, పరిపాలనాదక్షుడిగా ప్రజలచేత ఆప్యాయంగా "బాబూజీ" అని పిలిపించుకున్నారని, అలాంటి మహనీయుని ఆదర్శాలను అనుసరించి సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వేటపాలెంలో 'శిరోరక్ష - ప్రాణరక్ష' అవగాహన ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఏప్రిల్ 5)
రాష్ట్ర డిజిపి ఉత్తర్వులు, బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేటపాలెంలో 'శిరోరక్ష–ప్రాణరక్ష' కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే లక్ష్యంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్లాక్ టవర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రావూరి రోడ్, కుందేరు రోడ్ మీదుగా గాయత్రి హైవే జంక్షన్ వరకు సాగింది. కార్యక్రమంలో ఎస్ఐ జనార్దన్ పాల్గొని, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం అత్యవసరమని ప్రజలకు సూచించారు.

అద్దంకిలో చింతలపూడితో వేగలేం...!

అండగా ఉన్నానని అన్నారు. అయితే ఇటీవల పల్నాడు నుంచి వచ్చిన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పార్టీ కార్యకర్తలను పట్టించుకోకపోగా మాలో మాకే కోవర్టులను పెట్టి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. తమతో మంచిగా నటిస్తూ తమను పదవుల నుంచి తొలగిస్తున్నాడని ఆయన విమర్శించారు. ఏదైనా ఉంటే ముందుగానే చెబితే స్వాగతించే వాళ్ళమని, ఇలా డ్రామాలు ఆడి తమకు అన్యాయం చేయటం తగదని దేవినేని కృష్ణబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైవి సుబ్బారెడ్డి, భద్రారెడ్డి లపై సాకులు చెబుతున్నాడని విమర్శించారు. అసలు చింతలపూడి అశోక్ కుమార్ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత అసలు ఎప్పుడైనా గ్రామాలలో తిరిగి కార్యకర్తలను, నాయకులను కలిశాడా అని ఆయన ప్రశ్నించారు. పెళ్లిళ్లు, దినాలకు వెళితే ప్రజలకు దగ్గర కాలేవని అన్నారు. రీల్స్ చేస్తే పార్టీని నడపలేవని, పార్టీ కోసం కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. అశోక్ కుమార్‌కు రీల్స్ పై ఉన్న శ్రద్ధ పార్టీ పై ఉంచాలని హితవు పలికారు. ఇటీవల తాడేపల్లిలో జగన్ సమావేశానికి సాధారణ కార్యకర్తను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశాడని, దానిని వ్యతిరేకించిన తమ పై నానా రాద్ధాంతం చేశాడని కృష్ణబాబు తెలిపారు. తమ కార్యకర్తను పోలీసులు స్టేషన్‌కు తీసుకు వెళితే అశోక్ కుమార్‌కు తెలియజేసినా కనీసం స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అశోక్ కుమార్ చేసే చిల్లర రాజకీయాలకు వేగలేక తనతో పాటు ఎస్సీ, బీసీ విభాగాల నాయకులు పార్టీని వీడుతున్నట్లు చెప్పారు. అధినేత జగన్ మోహన్‌రెడ్డి చింతలపూడి వ్యవహార శైలి పై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు దేవినేని కృష్ణబాబు తెలియజేశారు. పరిస్థితి ఇలానే ఉంటే నియోజకవర్గంలో పార్టీ మరింత దిగజారిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధిష్టానం పెద్దలు తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు.

జగ్జీవన్ రామ్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి



ప్రజలు ఆయన ఖ్యాతి, చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్ తర్వాత అంతటి ఖ్యాతిని గడించిన ఘనత జగ్జీవన్ రామ్ కే దక్కుతుందన్నారు. మారుమూల గ్రామాల్లో నేటికి సైతం అంటరానితనం ఉందని ప్రతి ఒక్కరు దాన్ని విడనాడాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవిత గాధలను చదివి చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ ప్రేరణతో స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనడంతో పాటు రాజ్యాంగ రచనా కమిటీ సభ్యునిగా తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి చరిత్రలో నిలిచిపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ శివనాయక్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, జిల్లా మలేరియా అధికారి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.




అణచివేతకు గురైన బీసీల కోసం రామచంద్రయాదవ్ దీక్ష

139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 5)
ఈ నెల 11న మంగళగిరి భారత చైతన్య యువజన పార్టీ కార్యాలయము నందు రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష ఎవరికోసం చేస్తున్నారంటే స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు రాజకీయంగా అణిచివేతకు గురైనటువంటి బీసీల కోసం అని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని, బీసీ కుల కార్పొరేషన్లకు వెంటనే నిధులు కేటాయించాలని, 44 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ఆమరణ నిరాహారదీక్ష చేయటం చరిత్రలో ఒక మార్పుకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. బీసీల కోసం ఇంత త్యాగం చేయటం బీసీ అదృష్టంగా భావించి దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లేకుంటే ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు వచ్చేవా అని అన్నారు. నేడు రామచంద్ర యాదవ్ బీసీల ఆత్మగౌరవంగా జీవించాలని, తమ ఓట్లు నిజాయితీగల నాయకులకు వేసి రాష్ట్రంలో రాజకీయ సునామీ సృష్టించాలని, అలాగే ఏ కులం అధికారంలో ఉంటే ఆ కులం అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందన్న విషయాన్ని బీసీలు గుర్తించి బీసీల రాజ్యం కోసం ఓటు వినియోగించాలని కోరారు. ఎవరో వస్తారు... ఏదో చేస్తారని ఇప్పటివరకు ఎదురుచూసిన మనకు నేడు రామచంద్ర యాదవ్ బీసీల తల రాతలు మార్చటానికి ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. నేడు మన రాష్ట్రంలో వేలకోట్లు ఉన్న బహుజన నాయకులు ఉన్న తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలలో కొనసాగుతూ ఆత్మ గౌరవం చంపుకొని, అవమానాలకు గురవుతూ కాలం గడుపుతున్న నాయకులు ఇకనైనా మేల్కొని రామచంద్ర యాదవ్ అడుగులలో అడుగులు వేయాలని కోరారు. భవిష్యత్తులో రామచంద్ర యాదవ్ చేపట్టబోయే కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటూ బహుజన రాజ్యం కోసం పాటుపడాలని కోరారు. ఇక నుంచి ఓట్లు మనవే, సీట్లు మనవి అనే విధంగా నూటికి 85%గా ఉన్న ప్రజలు రానున్న 2029వ సంవత్సర ఎన్నికలలో ఐక్యమత్యంతో బహుజన రాజ్యాధికారం కోసం పాటుపడాలని కోరారు. ఈ నెల 11న రామచంద్ర యాదవ్ చేపడుతున్న ఆమరణ నిరాహార దీక్షకు బీసీ సంఘాలు, కుల సంఘాలు, ఇతర అభ్యుదయ వాదులు తమ పూర్తి మద్దతును ప్రకటించాలని కోరారు.

జగజ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగిద్దాం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 5)
మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర సమరయోధులు బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చర్చి సెంటర్‌లో జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా దేశం కోసం పోరాడిన జగజ్జీవన్ రామ్ తర్వాత దళితుల హక్కులు, వారి అభివృద్ధి కోసం ముందుండి ఉద్యమం నడిపారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం, అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కూటమి

ఎమ్మెల్యే ఇంటూరి



ప్రభుత్వ పాలనలో దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి,



పార్టీ నేతలు రాయపాటి శ్రీను, గోచిపాతల మోషే, గురజాల బెంజిమన్, మట్టిగుంట శ్రీను, వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, మెండా లెనిన్, దువ్వూరి రమేష్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్యవిభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, పార్టీ నేతలు ఉప్పుటూరి శ్రీను, వంకాయలపాటి మాల్యాద్రి, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, వడ్డెళ్ళ రవిచంద్ర, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కృష్ణ, చుండూరి శ్రీను, వంకదారి శ్రీను, గుమ్మా శివ, తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణమే శ్రేయస్కరం

ఏస్ఐ రమేష్



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 5)
ప్రతీ డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలను నడిపి ప్రమాదాలను నివారిస్తూ ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇళ్లకు వెళ్లాలని చిన్నగంజాం ఎస్ఐ రమేష్ అన్నారు. ఆదివారం చిన్నగంజాం మండల ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రై వర్లకు పామ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమా దాల నివారణకు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. డ్రైవర్లు దూర ప్రాంతాలకు ప్రయాణించే సమయంలో డ్రైవింగ్‌ను జాగ్రత్తగా చేయాలని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను, నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం ఉద్యమం

నేడు కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా
కార్మికులు భారీగా తరలిరండి
కంభం మండల కమిటీ పిలుపు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 5)
రాష్ట్ర భవననిర్మాణ కార్మికసంఘాల పిలుపుమేరకు రాష్ట్ర సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో కంభం మండల భవననిర్మాణ కార్మికసంఘం కమిటీ ఏప్రిల్ 6వ తేదీన మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేయుటకు పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బళ్లారాపు రోశయ్య, షేక్ ఖాజావలి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పిలుపునిచ్చింది. కార్మికులు ఐక్యంగా ముందుకు వచ్చి తమ హక్కులను సాధించుకోవాలని నాయకులు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ప్రసూతి సహాయం (రూ.20,000), వివాహ బహుమతి (రూ.40,000), సహజ మరణ పరిహారం (రూ.60,000), మరణ భత్యం (రూ.20,000) వంటి పథకాలను అర్హులైన ప్రతి కార్మికుడికి అందించాలని కోరారు.అలాగే రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న పతకాలు నామమాత్రంగానే ఉన్నాయని, ముఖ్యమైన పథకాలు గాలికి వదిలేసి కార్మికులకు ఏదో ఉద్దరిస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడానికి చేస్తున్నట్టు ఉందని కార్మికులకు సంక్షేమబోర్డు ద్వారా వచ్చే పథకాలు అన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు రూ.50 లక్షల బీమా కల్పించాలని, సంక్షేమ పథకాల పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, 2019 నుండి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను చెల్లించాలని, 2020 నుండి నిలిచిపోయిన పథకాల అమలు పునఃప్రారంభించాలని, ప్రతి కార్మికుడికి మరణ పరిహారం, పెన్షన్, వైద్య సదుపాయాలు అందించాలని, కార్మికులకు పిల్లల చదువు, హాస్టల్ ఫీజులు వంటి సదుపాయాలు కల్పించాలని, ఇతర రాష్ట్రాల్లో పని చేసే కార్మికులకు కూడా అదే రాష్ట్రంలో పథకాలు వర్తింపజేయాలని, నిర్మాణ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వంటి భద్రతా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. జిల్లాలోని అన్ని నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన బాబూ జగ్జీవన్ రామ్ ఆయన సేవలను మనందరం ఆదర్శంగా తీసుకోవాలి

బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)
భారతదేశ అభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషించిన బాబూ జగ్జీవన్ రామ్ సేవలను మనందరం ఆదర్శంగా తీసుకోవాలని బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఒంగోలులోని నెల్లూరు బస్టాండ్ సెంటర్, కలెక్టర్ ఆఫీస్ సెంటర్‌ల లోని ఆయన విగ్రహాలకు బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బి ఎన్ విజయకుమార్‌లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్‌ను కట్ చేసారు. ఈ సందర్భంగా నెల్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు జిల్లా అధికారులు, పలు సంఘాల నేతలు కూడా జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య పోరాటంతో పాటు భారతదేశ నిర్మాణంలో వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా ఎంతో కృషి చేశారన్నారు. ఆయన రక్షణ మంత్రిగా ఉన్న సమయంలోనే మనం అణుపరీక్షలు నిర్వహించామన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, సాంఘిక సంక్షేమశాఖ డిడి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, డిటిసి సుశీల, డిపిఓ వెంకటేశ్వరరావు, వివిధ దళిత సంఘాల నాయకులు ఉసురుపాటి బ్రహ్మయ్య, నీలం నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.













గ్రామాల అభ్యున్నతికి సర్పంచ్‌ల కృషి భేష్

మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 5)
ఒక వైపు ప్రభుత్వ సహకారం, తోడ్పాటు లేకపోయినా, రాజకీయంగా అధికారులు వివక్ష చూపినా సర్పంచులందరూ ధైర్యంగా తమ గ్రామాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు అన్నారు. సర్పంచుల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా ఆదివారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లుగా వ్యయ ప్రయాసలకు ఓర్చి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సేవకు సర్పంచ్‌లు వారి కుటుంబ సభ్యులు చేసిన కృషి, త్యాగాలు ప్రశంసనీయం అన్నారు. రాష్ట్రంలో పాలన మారినా, ఒత్తిళ్లు వచ్చినా పార్టీని వీడకుండా పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పై, తన పై నమ్మకంతో పార్టీకి అండగా ఉన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తిరిగి వైసీపీ పాగా వేయడానికి ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్ధంగా వ్యవరించాలని, పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య







(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 5)
పట్టణంలోని సెయింట్ మర్క్ సెంటినరీ లూథరన్ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు పునరుత్థానం మానవాళికి ఆశ, విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. ఈస్టర్ పండుగ ప్రతి ఇంట ఆనందం, శాంతి నింపాలని ఆకాంక్షించారు. క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాస్టర్లు, విశ్వాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పుల్లలచెరువులో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 5)
మండల కేంద్రంలో సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహానేత బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో పలువురు వక్తలు ఆయన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. భారత రాజకీయాల్లోనే కాకుండా, వెనుకబడిన వర్గాల హక్కుల సాధనలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. ఈ సందర్భంగా లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆజన్మాంతం శ్రమించిన ధీశాలి బాబు జగ్జీవన్‌రామ్ అని, సామాజిక సమానత్వానికి ఆయనే పునాది వేశారని పేర్కొన్నారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాబుజీ, నాటి కాలంలో ఉన్న అస్పృశ్యత, వివక్ష వంటి సామాజిక రుగ్మతలను విద్యార్థి దశ నుంచే ధైర్యంగా ఎదుర్కొని జనచైతన్యం కలిగించిన గొప్ప సంస్కర్త అని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి వ్యవస్థను మార్చాలని నమ్మిన ఆయన, ఐదు దశాబ్దాల పాటు పార్లమెంటేరియన్‌గా చట్టసభల్లో తన ముద్ర వేశారని తెలిపారు. దేశాభివృద్ధి అంటే కేవలం భవనాలు నిర్మించడం కాదు, సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సమాన గౌరవం, అవకాశాలు లభించడమేనని నమ్మిన బాబుజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా యువత వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ యువత చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బడిపాటి ఓబులు, వెంకటేశ్వర్లు, బడిపాటి మరియదాస్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ భాష జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 5)
పొదిలి పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్, ఆర్అండ్‌బి బంగ్లా ఎదురు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గౌస్‌భాష యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను మండల, పట్టణ టిడిపి నాయకుల సమక్షంలో కట్ చేసి అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో జిల్లా స్థాయిలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక విద్యార్థి పోరాటాలు చేయడంతో పాటు పార్టీ పటిష్టతకు విశేష కృషి చేశారన్నారు. రాబాయే రోజుల్లో పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేసి మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పొదిలి మండల, పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు గౌస్‌భాషకు స్వయంగా కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గౌస్‌భాష యూత్ ఫోర్స్ పాల్గొన్నారు.

ఆకృతి వస్త్ర దుకాణంలో దొంగతనం

రూ.2 లక్షల నగదుతో దొంగలు పరార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 5)
దొంగల ఆగడాలు పోలీసులకు సవాళ్లుగా మారాయి. శనివారం అర్ధరాత్రి పట్టణంలోని నడిబొడ్డున, పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఆకృతి వస్త్ర దుకాణంలో దొంగతనం చోటు చేసుకుంది. ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించే పోలీసులు కళ్ళు కప్పి దొంగలు వారి చేతి వాటం చూపించారు. గుర్తు తెలియని దుండగులు దుకాణం పై కప్పు రేకులు కత్తిరించి, లోపలికి ప్రవేశించి టేబుల్ సొరుగులోనున్న నగదు దొంగలించి పరారయ్యారు. ఆదివారం ఉదయం మేనేజర్ శంకర్ దుకాణం తెరిచేసరికి దొంగతనం జరిగిందని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. సీఐ సుబ్బరాజు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. సిసి ఫుటేజ్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. మేనేజర్ శంకర్ నుండి సీఐ వివరాలను అడిగి తెలుసుకున్నారు. టేబుల్ సొరుగులో ఉన్న సుమారు రెండు లక్షల వరకు నగదు అపహరణకు గురైందని మేనేజర్ శంకర్ సిఐ సుబ్బరాజుకు తెలియజేశారు. ఒంగోలు సిసిఎస్ సిఐ భీమా నాయక్ నేతృత్వంలో క్లూస్ టీం దుకాణంలో దుండగుల వేలిముద్రలను సేకరించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుబ్బరాజు వెల్లడించారు.









ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 5)
స్వతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ఉలవపాడు మండలంలో ఎంఆర్పిఎస్, ఎంఎస్ఈ, ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాజన సోషలిస్ట్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి రావినూతల ముత్తు మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి బిక్షాలు మాదిగ మాట్లాడుతూ దళితుల పట్ల కులవ్యవస్థ అంటరానితనం వెంటాడుతున్న ఈ భారత దేశంలో బాబు జగ్జీవన్ రామ్ బాల్యం నుండి అనేక అవమానాల మధ్య తమ విద్యాభ్యాసాలు సాగాయని తన దృఢ సంకల్పంతో అన్ని అవరోధాలను ఛేదించుకుంటూ దీర్ఘకాలిక కేంద్ర మంత్రిగా వివిధ శాఖలకు , భారతదేశ ఉప ప్రధానిగా ఈ దేశానికి సేవలందించారని, రిజర్వేషన్లను కాపాడడంలో క్రియాశీలక భూమిక పోషించారని కొనియాడారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వాలు బాబు జగ్జీవన్ రావ్ కి భారతరత్న అవార్డును ప్రధానం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ ప్రకాశం జిల్లా కో కన్వీనర్, ఉలవపాడు మండల ఇన్చార్జ్ చదలవాడ కిట్టు మాదిగ, ఉలవపాడు మండల ఇంచార్జ్ రావినూతల ఐజాక్ మాదిగ, కందుకూరు మండల ఇన్చార్జ్ వినయ్ మాదిగ, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు పున్నేపల్లి శీను మాదిగ, రాయపాటి శివ మాదిగ, రావినూతల రాజేష్ మాదిగ, మస్తాన్ మాదిగ, సురేంద్ర మాదిగ, రవి మాదిగ, ఏలియా మాదిగ, నగేష్ మాదిగ, కార్తీక్ మాదిగ, ప్రతాప్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రహ్మారెడ్డికి ఘన సన్మానం







(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 5)
బద్వేల్ పట్టణంలో ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలలో అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ అడ్వకేట్ దేవిరెడ్డి బ్రహ్మారెడ్డిని పలువురు పట్టణ వాసులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదివారం బద్వేల్ పట్టణానికి చెందిన అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కేవి సుబ్బారావు, తులసి వెంకట శివ నారాయణ, పబ్బతి చక్రపాణి, జొన్నలగడ్డ సుధాకర్,ఆవోపా సెక్రెటరీ సివి నాగేశ్వరరావు, వల్లంకొండు వెంకటరమణ తోపాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాలు, పూలమాలతో సత్కరించి స్వీట్ బాక్స్ అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు అవసరమైన వారికి ఉచిత న్యాయ సలహాలు అందజేస్తూ కృషి చేయాలని వారు కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవిరెడ్డి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఆర్యవైశ్యులకు, పేద, మధ్యతరగతి ప్రజలకు ఎవరికి ఏ న్యాయ సలహాలు అవసరమైన తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. తన పై ఆర్యవైశ్యులకు ఉన్న ప్రేమ, అభిమానం ఎప్పటికీ మరువలేనన్నారు.

పుల్లలచెరువులో భక్తిశ్రద్ధలతో ఘనంగా ఈస్టర్ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 5)
మండల కేంద్రంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవులు యేసు క్రీస్తు పునరుత్థానాన్ని స్మరించుకుంటూ ఈస్టర్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రార్థనా మందిరానికి పెద్ద సంఖ్యలో విశ్వాసులు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చ్ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక గీతాలతో మార్మోగిపోయింది. “యేసు లేచెను ఆదివారమున జయ జయ యేసు” అంటూ విశ్వాసులు ఉత్సాహంగా ఈస్టర్ ప్రత్యేక కీర్తనలు ఆలపిస్తూ వీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ప్రార్థనల సందర్భంగా యేసు క్రీస్తు త్యాగం, ఆయన పునరుత్థానం విశ్వాసులకు అందించే ఆశ, ధైర్యం, విమోచన సందేశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఆర్. ఆనందరావు ప్రసంగిస్తూ ఈస్టర్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యేసు క్రీస్తు సిలువపై మరణించి మూడవ రోజు తిరిగి లేచిన సంఘటన క్రైస్తవ విశ్వాసానికి పునాది అని తెలిపారు. పాపాల నుండి విముక్తి, నిత్యజీవానికి మార్గదర్శకత్వం యేసు పునరుత్థానం ద్వారా లభించిందని చెప్పారు. ప్రతి విశ్వాసి ప్రేమ, క్షమ, త్యాగం వంటి విలువలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఇక గుడ్ ఫ్రైడే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు కూడా విశేషంగా ఆకట్టుకున్నాయి. యేసు సిలువపై పలికిన ఏడు మాటల ఆధారంగా నిర్వహించిన ప్రత్యేక పోటీలలో యువత, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. మొత్తంగా ఈస్టర్ వేడుకలు భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయి విశ్వాసుల హృదయాల్లో నూతన ఆశలను నింపాయి. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నీతి శతక పద్య కంఠస్థ పోటీలకు శిక్షణ

శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)


బాలవిహార్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు నీతి శతక పద్య కంఠస్థ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడించారు. ఆదివారం స్థానిక కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో చిన్మయ మిషన్ తోడ్పాటుతో నిర్వహిస్తున్న శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులలో ఆమె పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు పురాణ విజ్ఞానంతో పాటు హైందవ సంస్కృతికి సంబంధించిన వేదాలు ఉపనిషత్తులు భారత భాగవత రామాయణ కావ్యాలతో పాటు జ్ఞాన గీత అయిన భగవద్గీత శ్లోకాలు కూడా చక్కగా నేర్చుకోవాలని కోరారు. బాల విహార్ విద్యార్థులు గోవింద నామాలు హనుమాన్ చాలీసా.. భగవద్గీత శ్లోకాలతో పాటు ప్రముఖ కవులు రాయప్రోలు సుబ్బారావు రచించిన ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీఠ మెక్కినా ఎవ్వరెదురైన పొగడరా నీ తల్లి భూమి భారతిని నిలపరా నీ జాతి నిండు గౌరవము వంటి దేశభక్తి గేయాలను,.శంకరంబాడి సుందరాచారి విరచిత మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయాన్ని చక్కగా ఆలపించారు, పురాణ కథ లను తెలియ చెప్పారు, అంత్యాక్షరి పోటీలో ఉత్సాహంతో పాల్గొన్నారు, రామాయణ కథల పుస్తకంలోని చిత్రాలకు రంగులు అద్దారు. కూచిపూడి నృత్యంతో పాటు కరాటేలో తమ అభినివేశాన్ని వెల్లడించారు. శ్రీ గిరి దేవస్థానం నిర్వాహకులు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో పాటు భక్తులకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. శ్రీగిరి దేవస్థానం.. చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో ప్రతి ఆదివారం శ్రీగిరి గో క్షే త్రంలో నిర్వహిస్తున్న శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులను విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి కోరారు.

చాకిచెర్లలో రైతన్నల ఆనందోత్సాహాలు
రెవిన్యూ సమస్యల పరిష్కారానికి త్వరలో గ్రామసభలు

పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 5)

మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీలో 532 మందికి రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీలో 1671 పాస్ పుస్తకాలకు గాను, ప్రస్తుతానికి ఎలాంటి తప్పులు లేకుండా 532 పుస్తకాలు రైతులకు అందజేస్తున్నట్లు చెప్పారు. మిగిలిన పుస్తకాల్లో తప్పులను సరిచేసి రైతులకు త్వరలోనే అందిస్తామన్నారు. గత వైసిపి పాలనలో చేతగానితనంతో నిర్వహించిన రీసర్వే కారణంగానే రైతులకు ఇబ్బందులు వచ్చాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. పైగా మన పూర్వీకుల ఆస్తులకు సంబంధించిన పుస్తకాలపై జగన్ ఫోటోలు వేసి తుగ్లక్ అనిపించుకున్నాడని అన్నారు. అలాంటి తలతిక్క పనులు చేసినందుకే, 11 సీట్లకు పరిమితం చేశారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. రైతులు, రైతుకూలీల బాగుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎంతో కష్టపడుతున్న విషయాన్ని రైతులు గమనించాలని ఎమ్మెల్యే కోరారు. ఆయన అనుభవమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. ప్రస్తుతం క్యూఆర్ కోడ్ ముద్రించిన పుస్తకాలు ఇస్తున్నామని, దానిద్వారా రైతులు తమ భూముల వివరాలను తెలుసుకోవచ్చన్నారు. క్యూ ఆర్ కోడ్ కారణంగా అక్రమాలు జరిగేందుకు వీలులేదన్నారు. రీసర్వే తప్పులను సరిచేసి, రైతులకు న్యాయం చేయడం కోసం త్వరలోనే అధికారులు గ్రామసభలు నిర్వహిస్తారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు కూడా రైతు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఇంతకుముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, నీటి సాగునీటి సంఘం అధ్యక్షురాలు ఎందేటి సుశీల, గంటా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సుదర్శి శ్రీను, కొప్పోలు రవి, మిరియం భాస్కర్, పాములపాటి శ్రీనివాసులు, తుళ్లూరి భాస్కర్, పున్నేపల్లి రవి, పేరయ్య, మోహన్, తాటితోటి రవి, చిన్నపాలెం పోతురాజు, రఘు, మానికల వెంకటేశ్వర్లు, ఆవుల వాసు, యనమల రామారావు, రమేష్, పుల్లా వెంకట్, నరసింహనాయుడు, బెల్లం వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.







ఈదర హరిబాబుతో
జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు భేటీ

ఒంగోలు మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబును కాంగ్రెస్ పార్టీలోకి

ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)



ఒంగోలు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు ను ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గౌరవ సూచికంగా కలిసి ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రకాశం జిల్లాలో నెలకొని ఉన్నా అనేక సమస్యల పరిష్కారం కోసం, రాహుల్ గాంధీ, షర్మిలారెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు, జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవానికి కృషిచేందుకు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఈదర హరిబాబుని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా సాదరంగా ఆహ్వానించడం జరిగింది. తాను ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో లేనని, తాను ఒక ప్రణాళిక బద్ధంగా ఒంగోలు కేంద్రంగా ఒక నూతన రాజకీయ వ్యవస్థ రూపకల్పనకు ప్రయత్నిస్తున్నాని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని, సమయం వచ్చినప్పుడు అందరం కలిసి పని చేద్దామని ఈదర హరిబాబు కాంగ్రెస్ నాయకులతో అన్నారు. దాదాపు గంటసేపు పైగా జరిగిన ఈ భేటీలో సమకాలీన రాజకీయ పరిస్థితుల పై రాష్ట్రం, కేంద్రంలో నెలకొన్న రాజకీయ సూన్యత పై, జిల్లా రాజకీయాల పై ఈ భేటీలో చర్చించినట్లు సైదా తెలిపారు. షేక్ సైదా తో పాటు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు సయ్యద్ రఫీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, కోటేశ్వరరావు, పాలంకరెడ్డి, రాష్ట్ర కేకేసి ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు పైన మధు, జాకబ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ సూచికంగా ఈదర హరిబాబుని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి ఆదినారాయణ రెడ్డి శాలువాతో సత్కరించారు.



బాబూ జగ్జీవన్‌రాంకు ఎంఆర్‌పీఎస్ చిమట కమిటీ ఆధ్వర్యంలో నివాళి





(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఏప్రిల్ 5)

బాబు జగజ్జివన్ రామ్ 118వ జయంతి సందర్భంగా చిమట గ్రామంలో క్రిస్టియన్‌పాలెంలోని అయన విగ్రహానికి ఎంఆర్‌పీఎస్ చిమట కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య కొండపి నియోజకవర్గ అధ్యక్షులు దీన కిషోర్ కుమార్ మాట్లాడుతూ బాబు జగజీవన్ రాం మాజీ ఉప ప్రధానిగా భారతదేశానికి దళిత నాయకుడుగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మొదటి బసవయ్య మాదిగ మాట్లాడుతూ మహనీయుల జన్మదినాలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని తెలియజేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, రాంబాబు, ఏసోబు, మోసెస్, వినయ్, ఆదాము, అశోక్, థామస్, ఫ్రాన్సిస్, జయంత్, రాంబాబు, బ్రహ్మయ్య, పెదబాబు, సతీష్, యువత పాల్గొన్నారు.

ముగిసిన శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

వైభవంగా చెన్నకేశవ స్వామి వారికి ఊంజల్ సేవ








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)

కేశవస్వామిపేట ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు ఆదివారం సాయంత్రం ఊంజల్ సేవ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. అర్చక స్వామి పరాంకుశం రమానాథ చక్రవర్తి బృందం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన స్వామివారి ఊంజల సేవా కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీ నళినీ ప్రియ నృత్య అకాడమీ వారిచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి రావెళ్ల శివశంకర్, శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయ భక్తబృంద ప్రతినిధులు కొప్పరావూరి సురేష్, పాలపర్తి లక్ష్మీనారాయణ, కుర్రా ప్రసాద్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కమనీయం....రమణీయం
శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 5)
శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా కందుకూరు పట్టణంలోని పెద్దబజారులో గల శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానంతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొని శ్రీ సీతారాములను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. టీటీడీ ఆగమ పండితులు గుడవర్తి అనంత వెంకట దీక్షితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు ఎమ్మెల్యేను ఆత్మీయంగా



వేడుకకు ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, సభ్యులు చిన అల్లూరయ్య, గుర్రం సింగయ్య, మురారిశెట్టి శ్రీను, మద్దాలి సురేష్, గుర్రం అల్లూరయ్య, ఆర్యవైశ్య నేతలు మురారిశెట్టి సుధీర్, మోదడుగు వెంకటేశ్వర్లు, తాతా లక్ష్మీనారాయణ, కోట కిషోర్, చీదెళ్ల వేణు, కంకణాల వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి రాజా, మురారిశెట్టి శ్రీను, దేసు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేష్, మద్దాలి రామకృష్ణ, టిడిపి నేతలు ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీను, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





కట్టకిందపాలెంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు
జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 5)
భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు పట్టణంలోని కట్టకిందపాలెంలో ఆదివారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ...దేశ రాజకీయాల్లో బాబుజీ చెరగని ముద్ర వేశారని కొనియాడారు. రక్షణ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలు మరువలేనివని, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సామాజిక సమానత్వం కోసం బాబూ జగ్జీవన్ రామ్ కన్న కలలను సాకారం చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అరిగెల నాగరాజు, క్లస్టర్ ఇంచార్జి కాకాని అశోక్ స్థానిక టీడీపీ నాయకులు, అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 5)
భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ పుల్లారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తొలుత బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో సుదీర్ఘకాలం పాటు వివిధ శాఖల మంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి జిఎఫ్ఎల్ఎల్ పోటీలలో పి అమృత ప్రథమ స్థానం


(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 5)
జిల్లాస్థాయి జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీ పరీక్షల్లో వెల్లటూరు ప్రాథమిక పాఠశాల ఐదవ తరగతి విద్యార్థి పి అమృత ప్రథమ స్థానంలో నిలిచింది. శనివారం జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీలో ప్రథమ స్థానం వచ్చినందుకు తోటి విద్యార్థులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ముప్పాళ్ళ పిఎసిఎస్ చైర్మన్ మన్నెం రమణయ్య అమృతను అభినందించి ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రాథమిక తరగతుల్లోనే పిల్లలకు చదవడం, రాయడం చిన్నపాటి లెక్కలు వంటి కనీస నైపుణ్యాలు బలపడతాయని తెలిపారు. ఉపాధ్యాయులు రంగారావు, మహాలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ మహేంద్ర బాబు పాల్గొన్నారు.

ఒంగోలులో గాడిద మాంసం పేరుతో గుర్రం మాంసం అమ్మకాలు

- ఏడుగురు నిందితుల అరెస్టు - నాలుగు ఆటోలు, ఒక కారు స్వాధీనం









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)
అత్యధిక డిమాండ్, మంచి ధర పలుకుతున్న గాడిద మాంసం పేరుతో గుర్రం మాంసం అమ్మేందుకు ప్రయత్నించిన ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఒంగోలు తాలూకా ఎస్ఐ చౌడయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలోని మంగమూరు రోడ్డులో గల దత్త గణపతి నగర్‌లోని సుబాబుల్ తోటలో ఏడుగురు వ్యక్తులు గాడిద మాంసం పేరుతో గుర్రం మాంసం అమ్మేందుకు తీసుకువచ్చిన ఐదు గుర్రాలలో మూడు గుర్రాలను మాంసం చేయడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న తాలూకా పోలీసులు నిందితులను అదుపులో తీసుకోవడం జరిగిందన్నారు. వారి నుండి నాలుగు ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. బహిరంగ మార్కెట్లో గాడిద మాంసానికి మంచి గిరాకీ ఉండటంతో పాటుగా, బాగా డిమాండ్ ఉందన్నారు. అయితే ఎక్కువమంది గుర్రం మాంసం తినరని, ధర కూడా చాలా తక్కువగా ఉంటుందని, దీనిని సొమ్ము చేసుకునేందుకు నిందితులు ఈ ఘాతకానికి పాల్పడ్డారని ఎస్ఐ పేర్కొన్నారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

సామాజిక భవనం నిర్మాణ పనులు పరిశీలన



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 5)
మండలంలోని పమిడిపాడు గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీ నందు సామాజిక భవనం నిర్మాణ పనులను ఆదివారం సొసైటీ చైర్మన్ జాగర్లమూడి జయకృష్ణ పరిశీలించారు. గుత్తేదారులతో మాట్లాడి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జయ కృష్ణ మాట్లాడుతూ... సామాజిక భవనం నిర్మాణ పనులు నాణ్యతతో జరుగుతున్నట్లు చెప్పారు. త్వరలోనే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం జరుగుతుందని ఆయన తెలియజేశారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు జరిగాయని జయ కృష్ణ తెలియజేశారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 5)
మండల కేంద్రమైన ఉలవపాడు టౌన్ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా మొదటి ఆరాధన వారు ఉదయ కాలపు సూర్యోదయ ఆరాధన చర్చ్‌లో ఉదయం 5 గంటలకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి సుధాకర్ యేసు పునరుద్ధానం గురించి వాక్య సందేశం ఇచ్చారు. అనంతరం ఉలవపాడు టౌన్ నందు సువార్త సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జగజ్జీవన్ రామ్‌కు ఘననివాళి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 5)
మాజీ ఉపప్రధాని జగజ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా మండలంలోని చాకిచెర్ల గ్రామంలో ఆయన విగ్రహానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక యువత ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి వారికి తినిపించారు. దళితుల అభివృద్ధికి జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, సుదర్శి శ్రీను, స్థానిక నేతలు పున్నేపల్లి పేరయ్య, పున్నేపల్లి రవి, మోహన్‌రావు, కొండు రేవంత్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com


సాదాసీదాగా పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ కాలేషా జన్మదిన వేడుకలు

యువత ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, 20 కిలోల కేక్ ఏర్పాటు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన కాలేషా











(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 5)
ఎటువంటి హంగూ, ఆర్భాటాలు లేకుండా పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ కాలేషా జన్మదిన వేడుకలు పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. తెలుగు యువత ఆధ్వర్యంలో 20 కిలోల కేక్‌తో పాటు మరో 10 కిలోల కేక్‌ను ఏర్పాటు చేశారు. ముందుగా భారీగా బాణా సంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. టపాసుల మోతతో జన్మదిన వేడుకల్లో యువత కేరింతలు కొట్టారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కాలేషా కట్ చేసి అందరికీ తినిపించారు. తదుపరి తెలుగు యువత, జనసేన నాయకులు ప్రతి ఒక్కరూ కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి పొదిలి మండల అధ్యక్షులు లోహేంద్రబాబు, టిడిపి నాయకులు సురేష్, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, జనసేన నాయకులు హల్చల్ జహీర్, నాగార్జున, బెనర్జీ, మదార్, తెలుగు యువత ఖాదర్, రసూల్, రఫి, రబ్బాని, సమీర్, జమీర్, మొహమ్మద్, రమేష్, రఘు, టోని, తదితరులు పాల్గొన్నారు.















రైలు నుండి జారీపడి యువకుడికి తీవ్ర గాయాలు

చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు







(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 5)
విజయవాడ నుండి హుబ్లీ వైపు వెళ్తున్న రైలులో ప్రయాణిస్తున్న ఒక యువకుడు డోర్ వద్ద కూర్చొని ఉండి ముందుకు జారిపడి తలకు, శరీరం పై తీవ్రగాయాలైన సంఘటన తర్లుపాడు రైల్వే గేట్ సమీపాన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువత హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గుర్తుతెలియని వ్యక్తిని 108 లో మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. అతని వంటి పై పసుపు, ఆకుపచ్చ రంగులతో కూడిన టీ షర్టు, బ్లాక్ కలర్‌తో కూడిన ప్యాంటు ధరించాడు. రెడ్ షాప్ కలర్, కర్లింగ్ హెయిర్ కలిగిన వ్యక్తి, ఇతనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని తర్లుపాడు యువత పేర్కొన్నారు. ఈ ప్రకటన చూసిన వెంటనే అతనికి సంబంధించిన తల్లిదండ్రులు, బంధువులు మార్కాపురం వైద్యశాలను సంప్రదించాలని యువత కోరారు.

భైరవకొన పూజారి పై కత్తితో దాడి



(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, ఏప్రిల్ 5)
సీఎస్‌పురంరం మండలం భైరవకొన దేవస్థానం పూజారిగా పనిచేస్తున్న రామమూర్తి ఆలయ సమీపంలో ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర ఆదివారం సాయంత్రం ఉన్నాడు. ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేశాడు. ఒక్క సారిగా బైక్ పై వచ్చి భుజం దగ్గర రెండు సార్లు కత్తితో పొడిచాడని పూజారి తెలియజేశాడు. స్థానికులు పూజారిని పామూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సర్పంచ్ వెంకట్రావుకు ఘన సన్మానం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 5)
పదవి విరమణ పొందిన మర్రిపూడి మండలం గార్లపేట సర్పంచ్ వెంకట్రావును పలువురు స్నేహితులు ఆదివారం స్థానిక మినీ స్టేడియం వద్ద శాలువాతో ఘనంగా సత్కరించారు. గత ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి ఎంతో సేవ చేసి, ప్రజల అభివృద్ధికి ఎంతో సహకరించిన వైఎస్ఆర్సిపి సర్పంచ్ ఏ వెంకట్రావును ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ కమిటీ మెంబర్‌లు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత వెంకట్రావు మాట్లాడుతూ నేటి నుంచి పూర్తిస్థాయిలో మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యునిగా పూర్తిస్థాయిలో సేవలు అందిస్తానని తెలిపారు.